ప్రశ్న: హిందూత్వములో మానవుల పట్ల దేవుని తీర్పుయొక్క భావన ఏమిటి?

జవాబు: ఇది చాల ఆసక్తికరమైన ప్రశ్న ఎందుకనగా ఇది ఒక విధంగా హిందూత్వములో నిజంగా లేని హిందుత్వపు భావనను అడుగుచున్నది. సాధారణముగా మనము మానవులమీద దేవుని తీర్పును గూర్చి ఆలోచించినపుడు, మనము ఇస్లాం లేక క్రైస్తవ్యములోని భాగమైన నిర్మాణమును చిత్రీకరించుకొంటాము, అనగా దేవుడు ఆయన సింహాసనముమీద అంతిమ తీర్పు సమయాన మానవుల క్రమాణములమీద ఆధారపడి వారికి తీర్పు చెప్పడం, ఆ తీర్పు ఫలితము స్వర్గము (నిత్యానందము) లేక నరకము (నిత్య శ్రమ). కాని, హిందూత్వములో దేవుడు మరియు మానవ జీవితముయొక్క భావనలు వేరుగానున్నందున ఇది హిందూత్వమునకు సరిపోదు. దేవుని తీర్పుకు మరియు దేవుని దాతృత్వము లేక కోపమునకు మధ్య ఒక ముఖ్యమైన తారతమ్యమును కనుగొనెదము. వ్యక్తిగత దేవుళ్ళ (శివ, కృష్ణ, కాళి, మొదలైనవారు)మీద తమ దృష్టిని కేంద్రీకరించే ప్రసిద్ధ విధానములలో ఒక దేవుని ఏదోఒక రీతిగా బాధకలిగించు అవకాశము ఎప్పుడును ఖచ్చితముగా ఉంటుంది మరియు ఆ వ్యక్తి ఆ అతిక్రమణ కొరకు కొంత శిక్షను అనుభవించాలి లేక ఆ దేవుని పట్ల వారి భక్తికి కొన్ని బహుమతులు దొరుకుతాయి. నేను శ్రీ దుర్గకు సంవత్సరాది కానుకను దేవాలయములో అర్పిస్తానని మ్రొక్కుకొన్నాననుకోండి. ఏదో ఒక కారణమువలన పూర్తి(కేవలము) నిర్లక్ష్యము వలన ఆ సందర్భమును తప్పించుకొని నేను ఆచరించవలసినదానిలో నేను అశ్రద్ధగా ఉన్నాననుకోండి. నేను నా ప్రవర్తనలోని ఈ పొరపాటును మిగతావారు గమనించకుండా ఉండాలని ఎదురుచూడకూడదు.ఇదేకాకుండా, నేను నా ఆరాధనలో అంతరాత్మచేత ప్రబోధించబడినవాడనైతే, నేను కొన్ని ఆశీర్వాదములకొరకు ఎదురుచూడవచ్చును. అయినను, ఈ రెండు ప్రత్యామ్నాయములు ఒక వ్యక్తికి ఆ దేవతతో ఉన్న పరస్పర ప్రభావంకి సంబంధించినవి, చివరి తీర్పుకు సంబంధించినవి కాదు.

హిందూత్వములో ఒకడు తన జీవితములో ఏమి చేసాడో దాని ఫలితాలను అనుభవించే అత్యంత ప్రాథమిక విధానము దైవ తీర్పుకాదు కాని కర్మయొక్క నియమము. ఇది వాస్తవానికి ఒక అసంకల్పితమైన మరియు వ్యక్తిగతముకాని విధానము, ప్రతి వ్యక్తిమీద ఆధారపడి దేవుడు వారికిచ్చే ప్రతిఫలము కాదు.

అనుకూలముగా కాని, ప్రతికూలముగా కాని నీవు నీ జీవితములో ఏమి చేస్తావో అదే, తప్పించుకోలేని భౌతిక నియమముగా నీ తరువాతి జీవితములో ఏమై ఉంటావో అనే దానిమీద ఖచ్చితమైన ఫలితాలను కలిగియుంటుంది. నేను నా ఇంటి కప్పుమీదనుండి దూకినట్లైతే నేను భూమిమీద పడతాను; దీనికి వ్యతిరేకమైనదికాని లేక నేను కోరుకొంటున్నది అవుతుందని నమ్మే ఆలోచనగాని భూమ్యాకర్షణ శక్తి ధర్మాన్ని అకస్మాత్తుగా నిలుపుచేయలేవు; లేక ఇంకొక ఉదాహరణ, వ్యక్తిగతంగా నాకు చాక్‌లేట్‌వలన దుష్ప్రభావము కలుగును. నేను ఈ రోజు చాక్‌లేట్ బార్‌ను తిన్నట్లైతే, రేపు బాధకరమైన తలనొప్పితో నిద్రలేచెదను. నేను వెంటనే దీని గురించి బాధపడెదను, " నేనెందుకు అసలు ఆ విధంగా చేసాను? " అని నన్ను నేను ప్రశ్నించుకుంటాను, కాని ఇది ఏ విధమైన మార్పును తీసికొనిరాదు. నా విషయములో చాక్‌లెట్‌కు తలనొప్పి వస్తుంది. హిందూత్వములో కర్మయొక్క నియమము ఇదే విధమైన తప్పని పరిస్థితితో పనిచేస్తుంది. ఈ జీవితములో నా పనులు నా తరువాతి జీవితమునకు ఒక నిర్దిష్టమైన ఫలితాలు తీసికొనివస్తాయి. నేను అత్యాశ, హింస, అబద్ధములు లేక చెడు కర్మ తెచ్చేవాటన్నిటినుండి ఏ మాత్రము తప్పించుకొనలేను . నేను ఏ విధంగా భూమ్యాకర్షణ శక్తికి లేక చాక్‌లెట్‌కు నా ప్రతిస్పందనను ధిక్కరించలేనో (తప్పించుకొనలేనో), అదే విధంగా నేను ఆ చెడు పనులు చేయకుండా ఉండాల్సింది అని ఎంతగా కోరుకొనినను, నా తరువాతి అవతారములో నా పనుల వలన వచ్చే ఫలితాలను నేను తప్పించుకొనలేను. కాని ఇది " దేవుని తీర్పు " కాదు. కర్మ అనేది మన జీవితములు భాగమైయున్న ఒక వాస్తవ విధానములోనికి ప్రత్యక్షంగా కట్టబడిన విధానము. దేవుడు కర్మను శాసించడు, చివరికి దానిని రద్దుచేయడు. హిందూత్వములో భగవత్ గీతలో చెప్పినట్లు దేవునియెడల భక్తి ఒక వ్యక్తికి ఎక్కువ అనుకూలమైన కర్మను కలిగించడానికి సహాయపడుతుంది, కాని కర్మ దేవునిచేత బలవంతముచేయబడిన తీర్పు కానట్లే, దేవుడు ఊరకనే రద్దు చేసే తీర్పుగా కూడా భావించబడదు.

మనము ఇక్కడ మానవ జాతిమీద తీర్పు అనే భావన ఏయే మతాలలో కన్పిస్తుందో ఆ మతాలలో అది పనిచేసే తీరులో వ్యత్యాసమును కనుగొనవచ్చును. ఉదాహరణకు, ఇస్లాంలో అంతిమ తీర్పులో ప్రతి వ్యక్తి కేవలము అతడు లేక ఆమె చేసిన పనులమీద ఆధారపడి బహుమానములు లేక

శిక్షను పొందే అంతిమ తీర్పు ఉన్నది. చెడు వ్యక్తి తప్ప, భక్తిహీనునికంటె ఎవరి జీవితములో దేవునికి నిజమైన విధేయత ఉంటుందో ఆ వ్యక్తి పరలోకానికి వెళ్ళే అవకాశము ఎక్కువగా ఉన్నది. ఇస్లాంకు చెందిన నమ్మిక విధానములో ఒక వ్యక్తియొక్క వినాశనమును నిర్ణయించే వ్యక్తిగతమైన దేవుడున్నాడు. క్రైస్తవ్యములో కూడా దేవుడే మానవ జాతికి తీర్పు తీరుస్తాడు, ఇక్కడ తీర్పు సిద్ధాంతము రక్షణ నిశ్చయతను కలిగియుండే అవకాశమునుకూడా కలిగియున్నది. ఇది ఎందుకనగా క్రైస్తవ్యములో మనము పూర్తిగా మన పనులమీద ఆధారపడి తీర్పు పొందము. ఇస్లాంలో లేక కర్మయొక్క హిందు అవగాహనకు వ్యతిరేకముగా, మనము పరలోకానికి వెళ్ళగలమా లేదా అనేదానికి మానవ క్రియలే ఏకైక తీర్పు చెప్పే ప్రమాణము కాదు. బైబిలులో (ప్రకటన 20) ప్రజలందరు ఏ విధంగా దేవుని గొప్ప ధవళ సింహాసనముయెదుట సమకూడుతారో మనము చదువుతాము. జీవగ్రంథములో వారి పేర్లు వ్రాయబడినవారు తప్ప ప్రతియొక్కరు వారి పనులనుబట్టి తీర్పు తీర్చబడుతారు. క్రీస్తు రక్తములో కడుగబడినవారు వారి పాపములు పూర్తిగా క్షమించబడినందున చివరి తీర్పుకొరకు భయముతోకాక దేవునితో ఆమె లేక అతడు నిత్యత్వాన్ని గడుపుతారనే నిశ్చయతతో ఎదురుచూచెదరు. కావున, హిందూత్వములో దేవుని చివరి తీర్పుయొక్క భావన ప్రత్యక్షంగా లేదు. రెండు అత్యంత సంబంధిత ఆలోచనలేవనగా అప్పుడప్పుడు దేవునిచే దీవెన లేక శిక్ష మరియు కర్మయొక్క నియమమునందు నమ్మకము, ఇది కేవలము వ్యక్తిగతముకాని, దానంతటదే జరిగే విధానము. దీనికి వ్యతిరేకత ఏమనగా వ్యక్తిగత దేవునిచేత తీర్పున్న మతములలో కృప మరియు రక్షణ నిశ్చయతలకు అవకాశము కూడా ఉన్నది.

గెర్హార్డ్ హోల్‌బెర్గ్.